# శ్రుతి తప్పిన జీవితాలు

## గంధం యాజ్ఞవల్క్యశర్మ

### జరిగిన కథ

అరుణవద్ద నుంచి వచ్చిన లేఖను చూసిన మురారి విశాఖపట్నంవెళ్లి, కాన్సరు వ్యాధితో బాధపడుతున్న అరుణ భర్తకు చికిత్స చేయటం ప్రారంభించాడు. అరుణ కోర్కె కాదనలేక ఒక నెలరోజులు సెలవు పెట్టి విశాఖ పట్నంలో ఉండటానికి నిశ్చయించుకున్నాడు.

---

వారం రోజులు గడిచిపోయాయి. కరుణాకరానికి మందులు వాడుతూనే ఉన్నాను. అతని వ్యాధి స్థితిగతుల కన్నా, నా దృష్టి అరుణవట్ల నిశితమయింది. అరుణకు ఒకనాడు నా చేజేతులా అన్యాయం చేశాను. నామూలంగా ఆమె జీవితం ఈకరుణాకరం పాలబడింది. ఆమె సంసార జీవితమే బుగ్గిపాలయింది. పోనీ ఈనాడైనా అరుణకు నేనార్చిన అన్యాయానికి ఎందుకు ప్రాయశ్చిత్తం చేసుకోకూడదు? ఆ లత అలా వాడి నశించి పోవలసినదేనా? ఈ పదిహేను ఏళ్ళ జీవితంలోను అరుణ అనుభవించిందల్లా సేవ చేయడమే. ఆలోచించాను. కరుణాకరం జీవించడం దుర్లభం. ఆ తరువాత అరుణ ఏం కావాలి? అనాథ. ఎవరో వస్తారు, వారసుల మంటూ. ఒంటరి. పైగా స్త్రీ. చివరికి మిగిలేది అసంతృప్తి, దుర్భర జీవితం. ఈ స్థితినుండి అరుణను నేనెందుకు రక్షించకూడదు?

అయినా కరుణాకరం బ్రతకడని ఏమిటి? ఏమో? ఇప్పటికే డాక్టరుగా పదిహేను సంవత్సరాల జీవన్మరణాల విలాస విన్యాసాలను తిలకించిన నేను కరుణాకరం జీవించగలడనిగాని, లేడనిగాని ఎలా నిర్ణయించగలను?

ఈగల్లా ముసురుకొన్నాయి ఆలోచనలు మబ్బులా ఏదో స్వార్థం!

అరుణ వచ్చింది నవ్వు ముఖంతో. ఏదో అంది. అది వినడంమీద నా మనస్సు లగ్నం కాలేదు. అరుణ ధరించిన తెల్లచీర, నల్లని కేశాలు, నుదుట తిలకం, చెవులమన్న రింగులు.... చూస్తూ ఉండి పోయాను. అరుణకు ముప్పయి సంవత్సరాలు ఉన్నట్లు లేదు. నా శరీరం ఉప్పొంగింది. నావృత్తిరీత్యా నేనెంతమంది స్త్రీలను ఎంత దగ్గరగా ఉండి చూడలేదు! కాని, ఏమిటో....

"ఏమిటలా చూస్తున్నావు?" అంది.

"అబ్బే! మరేం లేదు. ఆలోచిస్తున్నాను."

"దేని గురించి?'

"నిన్ను గురించే? '

"నన్ను గురించా? నన్ను గురించి ఆలోచించే వాళ్ళూ ఉన్నారా, మురారీ?" అంది.

"ఎందుకు లేరు? నేను....."

"నన్ను గురించి ఆలోచిస్తున్నావా?" అంది.

త్రుళ్ళిపడ్డాను.

"పోనిండి. ధన్యురాల్ని. ఇంతకూ నేను చెప్ప వచ్చింది, ఆయనకు కొంచెం మెరుగ్గా ఉందని. ఈపూట పళ్ళరసం తాగడానికి లేచి కూర్చొన గలిగారు. ఆయాసం అంతగా లేదు. మిమ్మల్ని ఎంతగా మెచ్చుకొన్నారో!"

'కరుణాకరానికి మెరుగ్గా ఉంది' అనే భావం నాలో అంతగా సంతోషాన్ని కలిగించలేకపోయింది.

"ఈపూట మనమంతా ఆయన గదిలోనే భోజనం చేదాం. ఆయనా సంతోషిస్తారు, నలుగురిలోకి తామూ వస్తున్నట్లు" అంది అరుణ.

"అరుణా, కరుణాకరానికి మెరుగ్గా ఉంది అనుకోకు. అది రోగ లక్షణం. అయినా, రోగికి విశ్రాంతి అవసరం" అన్నాను.

అలా అని నేనెంత బలహీనతకు జారిపోయానో! అరుణ నశించిన కుతూహలంతో వెళ్ళిపోయిందక్కడనుండి.

ఆ సాయంత్రం అయిదు గంటలకు బయలుదేరి మందులకోసం విశాఖ వెళ్ళవలసి వచ్చింది. అరుణను రమ్మన్నాను. బయలుదేరింది. దారిలో పిచ్చాపాటీ మాట్లాడడం ప్రారంభించింది. తన ప్రసంగాన్ని కరుణాకరం వ్యాధికై తాను తిరిగిన ప్రదేశాలు, అక్కడి పరిస్థితులు, ఆ డాక్టర్లు, ఇలా ఇలా కొనసాగించింది. వింటూ కూర్చున్నాను.

"అంతా విచిత్రంగా ఉంటుంది. ఈ ప్రపంచంలో సుఖదుఃఖాలు ద్వంద్వాలనే అనుకొంటారు. చీకటి వెలుగుల్లా జీవితంలో అవి కలుగుతూ ఉంటాయనుకొంటాము. కానీ ఏమిటో, నా జీవితం అంతా ఇలా బరువుగానే సాగుతున్నది."

అరుణ మోముకేసి చూచాను. ఆ మోములో మబ్బులనకల్లా విచార రేఖలు గోచరించాయి. కరుణాకరాన్ని తాను, నౌకర్లు అంతా ప్రేమించే వారేనట.

"మా లక్ష్యం, ధన్యత, జీవితం, ధ్యాస అంతా వారు జీవించడం అనే ఆశలోనే ఉన్నాయి" అంది.

విశాఖ వచ్చింది. కావలసిన మందులు కొన్నాను. సాయంత్రం ఆరు గంటలయింది. వెంటనే తిరిగి వెళ్ళడం నా కిష్టం లేదు. సినిమాకు వెళదామన్నాను.

అరుణ సినిమాలనేవి ఉన్నట్లే మరిచిపోయిందిలా ఉంది. "సినిమానా?" అంది.

"నీవు వెళ్ళు. నేను బంగళాకు వెళ్ళి కారు తిప్పి పంపుతాను."

"అలాకాదు. నీవూ వస్తేనే" అన్నాను.

అరుణ మౌనం వహించింది. "కాదు, మురారీ. వారు ఒంటరిగా ఉంటారు."

"కరుణాకరం నిద్రలేవరు. ఆయనకు వాడిన మందలాంటిది" అని హామీ ఇచ్చాను. అరుణ అదోలా చూచింది.

"పోనీ, అంతా బంగళాకే వెళదాం" అన్నాను.

"మురారీ, నీకూ విశ్రాంతిని దూరం చేయడం న్యాయం కాదు నాకు. పద సినిమాకే వెళదాం" అంది.

హాల్లోకి వెళ్ళాము. నా మనస్సంతా అరుణ బాహ్య సౌందర్యం పట్ల లగ్నమయింది. మల్లెపూవు లాంటి తెల్లని చీర ధరించింది. కొంగు మెడ చుట్టూ చుట్టుకొంది. లేత నమువు రంగు జాకెట్టు తన ఛాయను తెలియపరుస్తోంది. నశించిపోని యవ్వనం తొంగి చూస్తున్నది అరుణనుంచి.

సినిమా చూడలేక పోతున్నది అరుణ. నేనూ అంతే. సినిమా సగం కాకముందే అరుణ ఏదో నిశ్చయించుకొన్నట్లు లేచి "వెళదాం" అంది.

ఇష్టం లేకున్నా "సరే" అన్నాను.

కారును అనాథ శరణాలయంట అక్కడకు త్రిప్పించింది. ఎందుకన్నాను. ఆ శరణాలయం, కరుణాకరం నెలకొల్పిందట. అనాథ శిశువులను, బాలబాలికలను పోషించి, వారికి ఏవో వృత్తులను నేర్పించడం, అవీ చేస్తారట అక్కడ. ఆ శరణాలయం అంటే కరుణాకరానికి ప్రాణం. ఈమధ్య ఆయన ఆరోగ్యం బాగులేకపోవడంతో మరెవ్వరినో దాని వ్యవహారాలను చూడడానికి నియమించడం జరిగింది.

మా కారు శరణాలయానికి వెళ్ళగానే అక్కడ అనాథ బాలబాలికలు, సిబ్బంది, అంతా మమ్మల్ను చుట్టుముట్టారు. అరుణను ఎంతో గౌరవించారు. అరుణ అక్కడివారి నందరినీ పేరు పేరునా పిలిచి, కుశల ప్రశ్నలు వేసింది. పిల్లలకు బిస్కట్లు పంచింది. అరుణ కనుకొలకులు స్రవించాయి, శరణాలయం నుండి బయటకు వస్తున్నప్పుడు.

విశాఖనుంచి తిరుగు ప్రయాణం మొదలయ్యే సరికి పెద్ద పెట్టున వర్షం, గాలి ప్రారంభమయ్యాయి. డ్రైవరు గాజు తలుపులు మూసేసి చిన్నగా డ్రైవ్ చెయ్యడం ప్రారంభించాడు. ఈదురుగాలి వేస్తున్నది. నేను అరుణ దగ్గరగా జరిగాను. అరుణ ఈ ప్రపంచంలో లేనట్టు ఏదో ఆలోచిస్తున్నది.

"అరుణా!" అన్నాను. పలుకలేదు. "అరుణా" అంటూ పెద్దగా పిలిచాను.

# జర్మెక్స్
ఏ చర్మవ్యాధికైనా




ఎగ్జిమా కురుపులు మొటిమలు
తామర సెగగడలు
పుండ్లు ఇంకా ఇతర చర్మవ్యాధులకు

GY-104

లిటిల్స్ ఓరియంటల్ బావ్‌ః & ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్, మద్రాసు.



## పుష్పము మీ అదృష్టం చెప్పగలదు



మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీనరియైన చర్యనుగురించిన్నీ మీరు తెలుసుకొన గోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన మీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళవివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపండి. జ్యోతిషశాస్త్రములోని రహస్యగణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీ లాగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభ నష్టములు జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగునో, ఉద్యోగం విషయములో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశ గమనము తీర్థయాత్రలు, వివాహము, స్త్రీ సుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాత్ ద్రవ్యలాభము మొదలగు వానిని గురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1—25 న.పై. లకు మాత్రము వి.పి. గా పంపగలము. (వి.పి.చార్జీలు ప్రత్యేకం.) దుష్ట గ్రహములేవైనా ఉన్నయెడల శాంతిచేయువిధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగాలేనియెడల పైకం వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

**Pt. Dev Dutt Shast.i, Raj Jyothishi (A.W.P.) P.B. 86, Jullundur City.**



# హార్వే
# ట్విన్ టస్కర్
# డ్రిల్లు



మధుర మిల్స్
కంపెనీ లిమిటెడ్ ఉత్పత్తి
నాణ్యమైన నూలుకు మారుపేరు.

# మధురకు చేరిన హార్వేస్

83 MMC-16 TG


# శ్రుతి తప్పిన జీవితాలు

తుళ్ళిపడినట్లు "ఏమిటి మురారీ?" అంది.

"ఏదో ఆలోచిస్తున్నావు?"

అరుణ పొడిగా నవ్వింది. "లేదు. ఏదో పరధ్యాన్నంగా ఉన్నాను" అంది.

"అదే నేననేది" అన్నాను.

అరుణ నాకేసి చూసింది. ఆ చీకటిలోకూడ ఆమె నేత్రాలలో కాంతి కన్పించింది, కప్పుకొంటున్న తెరలతో.

"ఏదో ఆలోచన. ఈ జీవితంలో ఎన్ని సమస్యలను గురించి, ఎన్ని పర్యాయాలు ఆలోచించలేదు! కాబట్టే నా వయస్సునంతా ఆలోచనలే ఆక్రమించి మింగేశాయి." నిర్వేదం వినిపించింది అరుణ మాటలలో

బంగళా వచ్చేసింది. కరుణాకరం నిద్రపోతూనే ఉన్నారట. నేనిచ్చిన నిద్ర మాత్రలు ఆమాత్రం పనిచేస్తాయని నాకు తెలుసు.

భోజనా లయ్యేసరికి రాత్రి పది గంట లయింది. భోజనాల గదికి వస్తూనే కరుణాకరానికి మందులు ఎలా ఎలా వాడవలసినది చెపుతాను, రమ్మన్నాను అరుణను. గదికి వచ్చాక ఫాన్‌ముందు కూర్చొని నా భవిష్యత్కార్యక్రమాన్ని ఆలోచించాను. అరుణలోని అసంతృప్తి నానాటికి పొంగి పొర్లుతున్నది. కరుణాకరానికి నయమవుతున్నట్లు కన్పించినా, నమ్మకం లేదు. దేహాన్ని చాలిస్తాడు. ఆమెను నావెంట తీసుకొని వెళ్ళాలి. ఆమె కోరితే భార్యగా స్వీకరించాలి. ఇది సంక్షిప్తంగా నా ఆలోచనల పర్యవసానం.

గంట గడిచి పోయింది. అరుణ పాలగ్లాసుతో వచ్చింది. ఆమె రూపే మారిపోయింది. నెత్తి నిండుగా ముసుగుతో వచ్చింది.

"ఏం అలా వున్నావు?" అన్నాను కూర్చొనడానికి కుర్చీ చూపిస్తూ.

"ఎలా ఉన్నాను?" అంది.

"మూర్తీభవించిన...." ఏదో పెద్దమాట అనాలని ప్రయత్నించాను. విఫలుణ్నయ్యాను.

"మూర్తీభవించిన నిర్భాగ్యురాలుగానా?" అంది పొడిగా నవ్వి.

"నీవెలా నిర్భాగ్యురాలివి అవుతావు అరుణా?" అన్నాను.

అరుణ అదోలా తీక్ష్ణంగా అయిపోయింది. అనంతంలోకి చూచినట్లు చూచి నిట్టూర్చింది.

"భాగ్యానికీ, నిర్భాగ్యానికీ అవధులేమిటి మురారీ? అసలు భాగ్యమంటే ఏమిటి?" అంది.

నిరుత్తరుణ్ణి అయ్యాను.

అరుణే అంది: "మనకున్న సిరి సంపదలు, అంతస్తులు, హోదాలు భాగ్యం ఎలా అవుతాయి? జీవితంలో తృప్తి, నిలకడ—ఇవి కావాలి. అవి దూరమైన నాడు అన్నీ ఉండీ లేనట్లే."

"నీకేం అసంతృప్తి ఉంది, అరుణా?" అన్నాను.

అరుణ తలెత్తి చూచింది. "లేదు,

అవును" అంది గొణుక్కున్నట్లు. "నా ఈ జీవితం ఎవరికి? ఎందుకు ఉపకరించింది? ఏనాడో కుదురు చెడిన ఈ బ్రతుకు ఆనాడే అంతరించినా బాగుండేదేమో!"

అరుణ కనులనుంచి ధారావాహికంగా అశ్రుకణాలు రాలిపోయాయి.

నేను నిర్విణ్ణున్నయిపోయాను.

"మురారీ, నా ఒక్క కోర్కె తీర్చగలవా?" అంది అరుణ.

తెల్లబోయాను. యాంత్రికంగా "ఏమిటి?" అన్నాను.

"నాగురించిన బాధ్యత నీనెత్తిన పెట్టతలచుకొన్నాను. క్షమించు" అంది.

"ఏమిటది?" ప్రశ్నించాను.

అరుణ నాకేసి చూచింది. ఆమె నేత్రాలలోని పాప కన్పించడం మానివేసింది. అంతా అశ్రుమయమయింది.

"నాకు విశ్వాసం ఉంది నీమీద. నశించలేదు. నశించదు" అంటూ లేచి వెళ్ళిపోయింది.

నాకంతా అయోమయమయింది. అరుణ మెరుపులా వచ్చి వర్షించి వెళ్ళిపోయినట్లు తోచింది. దిగ్భ్రమచెందాను. నేను వహించవలసిన బాధ్యతేమిటో అర్థం కాలేదు. మధ్య మధ్య నా ఆలోచనలు అడ్డు తగులుతున్నాయి అరుణను గురించి.

ఎప్పుడు నిద్ర పట్టిందో!

* * *

మరునాడు తెల్లవారుతుండగా, పనిమనిషి ముత్తమ్మ వచ్చి లేపి, "అరుణమ్మగారుపోయారు బాబో!" అని గొల్లుమన్న క్షణాన నాలోని భావాలు, చిత్తస్థితి, రక్తం, చీకటి వెలుగు, వేగం, ధ్వని, ఆశ, అన్నీ క్షణకాలం నీరసించి, స్తబ్దత పొంది, ఆవిరి అయిపోయినట్లు అనిపించింది.

నా దృష్టి అంతా నీలిమంగా మారి నశించినట్లు, మెదడు పని మానివేసినట్లు తోచింది. అచేతనంగా ఎప్పుడు చేరానో మేడ క్రిందిభాగంలో అరుణ ఉన్న గదిలోనికి. చుట్టూ బంగళాలోని వారంతా మూగి ఉన్నారు. విచారాంబుధితో మూర్తీభవించి ఘనీభవించిందా గది. అరుణ తెల్లటి చీరలో ఒదిగి గాఢనిద్రలో మునిగి ఉన్నట్లు ఉంది. అంతా ముగిసిపోయింది. అరుణ జీవితం తెల్లవారిపోయింది.

* * *

విశాఖకు నేనెందుకు వచ్చానో, చివరికి నేనెందుకు ఉపయోగింప బడ్డానో ఆలోచిస్తే సామ్యం లేదు. అరుణ భౌతిక దేహం పంచభూతాలలో కలిసిపోయి పదమూడు రోజులయింది. అరుణకు ఇహాన్ని ప్రసాదించలేని నేను, కరుణాకరం పరాన్ని పొందమంటూ కర్మచేశాము. ఈనాటితో అది ముగిసిపోయింది. మిగిలి ఉంది అరుణ మిగిల్చిన జ్ఞాపకాలు, ఆమె ఏర్పరచిన బాధ్యతలు.

చాల పొద్దుపోయింది. బయట చిమ్మచీకటి. అరుణ దాటిపోయిన నాటి నుండి జరిగిన సంఘటనలను సమీక్షించు కొనకుండా ఉండలేకపోయాను.

అరుణ మరణించిన నాటికి కరుణాకరం స్థితి చాల విచిత్రంగా ఉండిపోయింది. ఆయన ఈ వార్త వింటూనే అక్కడికి వచ్చాడు. ఒకటి రెండు అశ్రుకణాలు రాల్చాడు. నాకు ఆశ్చర్యంవేసింది, ఒకరిద్దరి సాయం లేనిది నడువలేని కరుణాకరం అక్కడికి ఎలా వచ్చాడా అని. ఆయనను ఎవరో పట్టుకొనడానికి ప్రయత్నించారు. వారిని ఆయన వారించాడు. ఆయన హృదయంలో ఎన్ని అగ్ని పర్వతాలు రగులుతున్నాయో, ఎన్ని మడి గుండాలు విరిచిపోయాయో! పైకి గంభీరంగా ఉండిపోయాడు. నేనాయన దగ్గరగా వెళ్ళి మౌనంగా ఆయనకేసి చూచాను.

"మురారీ! విధి నన్నిలా అన్యాయం చేస్తుందని అనుకోలేదు" అన్నాడాయన ఆకాశంకేసి చూస్తూ.

మధ్యాహ్నం మూడు గంటల్లకల్లా అనాథ శరణాలయం నుంచి అంతా వచ్చారు. కారులో అరుణ దేహాన్ని ఉంచాము. అక్కడికి కొద్ది దూరంలో ఉన్న మామిడి తోటలో చితికి ఏర్పాట్లు జరిగాయి. కరుణాకరం తానేవచ్చి అగ్ని సంస్కారం చేస్తానన్నాడు.

ఆ స్థితిలో ఆయన అలాంటి పనిచేయగలడని నేనూహించనైనా లేదు. కాని, వారించగల ధైర్యం, దాక్షిణ్యలోభత్వం నాకు లేకపోయాయి.

అరుణ మృతదేహానికి అగ్ని అంటించి అలాగే కూలిపోయాడు కరుణాకరం. ఆ అగ్ని పర్వతం అప్పటికి బద్దలయింది.

నాటి సాయంత్రం, అరుణ గదిలోని ఖాళీ స్లీపింగ్ పిల్స్ సీసా, నాలో ఆలోచనలను రేపింది.

అరుణది ఆత్మహత్య! ఎంత ఆలోచించినా సమాధానం దొరకలేదు. అరుణ నాపై మోపదలచిన బాధ్యతేమిటో అవగాహన కాలేదు.

నేను విశాఖ వచ్చింది కరుణాకరానికి చికిత్స చేయడానికి. కరుణాకరానికి, నాకు మధ్య అరుణ వంతెన లాంటిది. ఆ వ్యక్తి దాటిపోయింది. ఆ వంతెన కూలిపోయింది.

ఒకవిధంగా అరుణ అనే ఆకర్షణమూలంగా నేను విశాఖ వచ్చాను. ఈ దుర్ఘటన తరువాత అక్కడి నా ఉనికి అసహ్యమనిపించింది.

జీవితంలో ఓటమి, కనువిప్పు, పరివర్తన లాంటివి నా చుట్టూ పరిభ్రమించాయి. లీలామాత్రంగా నాపై నాకే అసహ్యం, ద్వేషం ధ్వనించాయి.

అరుణ గతించిన రెండవనాడు విశాఖనుండి గుంటూరు ప్రయాణమై కరుణాకరానికి చెప్పడానికి వెళ్ళాను. కరుణాకరం ఒంటరిగా గదిలో, అరుణ ఫోటోకేసి చూస్తూ కూర్చొని ఉన్నాడు.

"కరుణాకరం, నేను గుంటూరు వెళ్ళుతున్నాను. ఇక్కడ ఉండలేక పోతున్నాను. మీస్థితి, నేను ఊహించలేనిదానికన్నా చాల మెరుగ్గా ఉంది. ఏ డాక్టరైనా ఆపరేషన్‌చేసి మిమ్మల్ని కాపాడగలడు. త్వరలో ప్రయత్నించండి. మరి నాకు సెలవు" అన్నాను.



శ్రీశైల శిల్పం

ఫోటో—గట్టా జగన్నాథరావు (బాపట్ల)

"మురారీ, కృతజ్ఞుణ్ణి. నా కెలాంటిమందులూ అవసరం లేదింక. బహుశా అదే నయమవుతుంది" అన్నాడాయన.

ఆశ్చర్యంగా ఆయనకేసి చూశాను.

"అవును, మురారీ! కొందరి జీవితాలు వ్యధలకై సృష్టించబడతాయి. వారిని వ్యధల పాల్జేయడానికి కొందరు సృష్టింపబడుతారు. అరుణ జీవితాంతం వ్యధిత. ఆమెకు విశ్రాంతిని నటింపజేయడానికి నేను సృష్టింపబడ్డాను. ఆమె దాటి పోయింది. ఇక నాకు నయమవుతుంది."

"సెలవు ఇప్పించండి" అన్నాను లేస్తూ.

"మంచిది. మరిచాను. అరుణ తన అంతిమ గడియల్లో అనుకొంటూను మీకో జాబు ఉంచి పోయింది తన గదిలో" అంటూ ఆ ఫొటో వెనకాలనుంచి ఒక జాబు తీసి ఇచ్చాడు. ఆ జాబు తీసికొని వచ్చి గదిలో కూర్చొని విప్పాను.

"మురారీ!

నా ఈ మరణం నిన్ను ఆశ్చర్య పరచ వచ్చు. బాధపెట్టవచ్చు. కాని, ఇంతకన్నా మార్గాంతరం లేకపోయింది. నీకు తెలియని నా జీవిత గాథనంతా వింటే, నాకు ఇంతకంటే మరోమార్గం ఉందనుకోవు.

కలిసిరాని అదృష్టం, వన్నావాడు నీనుండి దూరం చేసింది. మూసుకొన్న ఆ జీవితమార్గం నుంచి వెనుదిరిగి ఏకాకినై విశాల ప్రపంచంలోనికి బయలుదేరాను. జీవిక గడవాలిగా? కరుణాకరం గారి శరణాలయానికి కావలసిన ఉద్యోగులవిషయం పేపర్లో చూచి, దరఖాస్తుతో వారిని చూచాను. ఆ దయామయుడు వెంటనే ఉద్యోగం ఇచ్చి, శరణాలయంలోనే వసతి ఏర్పరచారు.

శరణాలయపు అధినేత కరుణాకరం అయినా, ఆ వ్యవహారాలు చూడడానికి, వారి తమ్ముడు వీరభద్రం ఉండేవాడు. వీరభద్రం యువకుడు.

# శ్రుతి తప్పిన జీవితాలు

యూనివర్సిటీనుంచివచ్చాడు. ఉద్యోగరీత్యా వారితో నాకు పరిచయం అధికమయింది.

కుదురుతప్పిన జీవితాలు కూలిపోవాలేమో! అలాగే అయింది నాగతి. ఆయన నన్ను వివాహ మాడతానన్నాడు. ఆదర్శంగా శరణాలయాన్ని నడుపుతూ, జీవితాలను సేవకు అంకితం చేదా మన్నాడు.

తెంచివేసుకున్న ఆశ చిగిర్చింది. లౌకిక ప్రతి పత్తికి దూరం కావడం విజ్ఞతకు ఘాతమని పించింది. భావసమన్వయం సాధించడంతో రాజీ పడ్డాను. ఇష్టపడ్డాను.

కాని, నేనొక అగాధంలోకి జారిపోతున్నట్లు గమనింపలేకపోయాను. నాపాలిట బలహీనమైన క్షణం దొర్లినవాడు, నా స్త్రీత్వాన్ని వీరభద్రం అనుభవించాడు. ఫలితం ప్రకృతి నాపై ముద్ర వేసింది. వీరభద్రం అదృశ్యమయ్యాడు. వీరభద్రం అదృశ్యం కావడంతో నేనెలాంటి స్థితిలో ఉన్నానో అర్థమయింది. శిథిల జీవితాన్ని పైకి లేపాలనే ఆశలో నేనెంత దగా పడ్డానో అర్థమయింది.

శరణాలయం చూడడానికి వచ్చిన కరుణాకరం గారితో నా దీనస్థితి చెప్పుకున్నాను. ఆయన ఖిన్నులయ్యారు. నాకు, బొంబాయిలో ఉన్న వీరభద్రానికి తప్పక వివాహం జరిపిస్తానని మాట ఇచ్చి వెళ్లారు.

ఈ రహస్యం రహస్యంగానే ఉండిపోయింది. వారం రోజుల తరువాత కరుణాకరంగారు శరణా లయానికి వచ్చి, ఏకాంతంగా నన్ను కలుసుకొని, 'అరుణా, వాడు దుర్మార్గుడు. నా శాయశక్తులా ప్రయత్నించాను. ససేమిరా అన్నాడు. అయినా ఈ అన్యాయం ఇలా కొనసాగడానికి వీలులేదు. నన్నేం చేయమంటావు చెప్పు' అన్నారు.

నేను కన్నీరు మున్నీరు అయ్యాను. ఆ కరుణా నిధి కరిగిపోయారు. వారిలో కరుణాస్రవంతి వెల్లువలైంది.

దాని పర్యవసానమే... ముప్ఫయిసంవత్సరాల క్రిందట యుక్తవయస్సులో భార్య పోగా, కఠోర బ్రహ్మచర్య నిష్ఠలో మునిగి తన సర్వ స్వాన్ని ప్రజాజీవితానికై అర్పితం చేసుకొన్న కరుణాకరంగారికి భార్య నయ్యాను లోకం కోసం.

వృద్ధాప్యంలో వివాహం చేసుకున్నాడనే మచ్చకు లోనయింది వారి నిష్కళంక జీవితం—నాకోసం. నాకై వారు త్యాగం చేశారు.

వివాహమైన మరునటి రోజునే ఊటీవెళ్లి పోయాం విశ్రాంతికని చెప్పి. అక్కడే ఎనిమిది నెలల పాటు ఉండి పాపతో తిరిగి వచ్చివేశాము. ఆ పాప ఊటీలో దొరికిన అనాథ అని శరణా లయంలో చేర్చాం.

వారి కీర్తి ప్రతిష్ఠల మాటున, నా పాప కార్యం మాసిపోయింది. ఆ పాపను దగ్గర ఉంచు కొని పెంచి, పెద్దచేయగల ధైర్యం నాకు లేక పోయింది. సంఘం అనుమానిస్తే సమాధాన పరచగల స్తోమతు లేక అలా చేయవలసి వచ్చింది. పాపను అనాథ శరణాలయంలో ప్రవేశపెట్టిన నాడు, నాకన్నా వారెంతో కుమిలిపోయారు. దొరగా పుట్టి పెరిగినా దొంగ అయ్యారాయన.

ఆనాటినుండి ఈ దుర్భర దౌర్భాగ్య జీవితం అలాగే సాగిపోయింది. పాప అనే మమత, కళంక మనే భయం — వీటిమధ్య ఈ జీవితం కాగి పోయింది. కొన్నాళ్ళకు వారికి జబ్బు చేయడం, ఆ తరువాతా నీకు తెలిసిందే.

కాని, మురారీ, ఈ హీనస్థితిలోనైనా ఈ జీవి

(తరువాయి 43 వ పేజీలో)


ది సద్వైద్యశాల (ప్రైవేట్) లిమిటెడ్, నంజన్‌గూడు

ఆయుర్వేద విద్వాన్ బి. వి. పండిట్ గారి

నమ్మకమైన నంజన్‌గూడు కుటుంబ ఔషధములను వాడుడు.

నంజన్‌గూడు పండ్లపొడి

తీపి, ఉప్పు ప్యాకెట్లు.

సకల పండ్లవ్యాధులను ఆపి, మాన్పు

బి.డి.యల్. 61. నంజన్‌గూడు పండ్లపొడి (డబ్బా)

దేహారోగ్యమునకు టానిక్కులు: అల్మంశైన్: ఓజోలా; ప్రీలక, జీవని.

ప్రతి టౌనుకూ మా ఔషధములకు 'మా స్టాకిస్టుగా' ఒకరిని తీసికొనగలము

సోల్ ఏజంట్లు: యునైటెడ్ తిన్నరన్ 8. బందరువీధి, మదరాసు. బ్రాంచి: హైదరాబాద్, విజయవాడ.

No. 2.

# శ్రుతి తప్పిన జీవితాలు

( 22వ పేజీతరువాయి)

తం సాగిపోవడం విధికి ఇష్టం లేకపోయింది. నిన్నటి సాయంత్రం, మనం విశాఖ వెళ్ళగానే వీరభద్రం పది సంవత్సరాలకుగాను తిరిగి వచ్చాడట. అప్పుడు వారు నిద్రిస్తున్నారట. నన్ను గురించి వాకబుచేసి విశాఖ వెళ్ళాడట.

నాకు తెలుసు, వీరభద్రం దుర్మార్గుడు. ఏదో గొడవ చేస్తాడు. దానివలన సంధ్యలో ఉన్న వారికి అశాంతి. పాప జీవిత రహస్యం బయట పడుతుంది. దాని జీవితం బుగ్గిపాలవుతుంది. చాల ఆలోచించి, ఈ నిర్ణయానికి వచ్చాను. నేను తొలగిపోతే సమస్యే లేదు. వీరభద్రం తిరిగివెళ్ళి పోతాడు. బహుశా ఆస్తికోసం పెనగులాడవచ్చు. వారి అన్నగారు నిర్వికారులు. వీరభద్రం కోరిన దానిని ఇచ్చివేస్తారు.

నేను, రెండు జీవితాలను కళంకితం చేయడం ఇష్టంలేక తొలగిపోతున్నాను. కాని, వారిని గురించే ఆలోచించాను. నా దృష్టి నీవైపు మళ్ళింది. పాపకు, వారికి నీవే రక్ష. వారి బాధ్యత స్వీకరించమని నిన్ను వేడుకొంటున్నాను.

పది సంవత్సరాల వయసన్నా సరిగా లేని పాప, అరవై సంవత్సరాల జీవితాన్ని గడిపినవారు ఇద్దరూ ఒకరి సాయం కావలసినవారే. వారినెలా కాపాడగలవో!

ఏగాలి తాకిడీ తగలకుండా ఆ నిర్మల జ్యోతులను కాపాడగలవని నమ్ముతున్నాను.

మురారీ, నీకు బాధ్యతలను ఒప్పగించి, నేను వాటినుంచి పారిపోతున్నాను. అభాగ్యురాలిని, నన్ను క్షమించి, మరిచిపో.

అరుణ."

జాబుపూర్తిచేసేసరికి నాలోని సకలభావాలు స్తంభించాయి. నేనెంతటి మూర్తిపట్ల ఎంత జ్ఞాన లవలేశంగా వ్యవహరించానో, నేనెంత పతితుణ్ణి అయి ఓడిపోయానో అర్థమయింది. నాలోని అనేక భావాలు నీచికల్గా లేచిపోయాయి. నా మానసిక స్థితే మారిపోయింది. క్షణంలో వృద్ధుణ్ణి అయిపోయాను. నా కనుల ముందు అరుణ ప్రత్యక్షమయింది. వెంటనే కిందికి దిగి నాకై ఎదురు చూస్తున్న కారెక్కి డ్రైవరును సముద్రపు ఒడ్డుకు తీసికొని పొమ్మన్నాను.

ఉత్తుంగ తరంగమై ప్రళయ ఘోష పెడుతూన్న ఆ సముద్రంకేసి చూచాను. అరుణ జ్ఞాపకానికి వచ్చింది. ఆమె జీవితం ఇలాగే గంభీరమై, ఇలాగే ఘోషతో గడిచిపోయింది.

అరుణను గురించి ఆలోచించాను. అరుణ జీవితంలో ఎంత భాగం చీకటిలో అణగారిపోయిందో! ఆమె బ్రతుకు బాటమీదుగా కర్కశంగా నేనేకాదు, నాతోపాటు వీరభద్రం, విధి, అరముగ్గని ఆదృష్టం ఎందరో నడిచిపోయారు.

ఆమె చితికి పోయింది. అరుణ అప్పగించిన బాధ్యత నేను స్వీకరించటం నా కనీసధర్మమని పించింది. నా పాపాలనుండి నన్ను కాపాడుకోవటానికి, నాలోని కల్మషాన్ని కడుక్కొని మానసిక శాంతిని పొందడానికి పాపను చూడడం తక్షణ కర్తవ్యమనిపించింది. బంగళాకు తిరిగి వచ్చి కరుణాకరం దగ్గరకు వెళ్ళాను. ఆయన ఏదో తపస్సు చేస్తున్నట్లు అరకన్నులతో కన్పించారు.

"కరుణాకరం" అన్నాను.

ఆయన నాకేసి చూడనైనా చూడలేదు. "రైలు తప్పి పోయిందా?" అన్నారు.

"లేదు. ప్రయాణం మానుకొన్నాను" అన్నాను. ఆయన ఆశ్చర్యంగా చూచారు.

"అరుణ నాకు మిమ్మల్ని, పాపను అప్పగించింది" అన్నాను.

ఆయన మరీ ఆశ్చర్య పోయారు.

"చూచారా? నేనూ, అదే; పాపను గురించే ఆలోచిస్తున్నాను. నా సమస్యను అరుణ తీర్చివేసింది. అవును, మీరే తగినవారు. ఎలా నిర్వహిస్తారో ఆ బాధ్యతను. ఇకపోతే, నా బాధ్యత అంటారా? అరుణ తప్ప మరెవ్వరూ మోయ తగింది కాదు. ఆమె పోయింది. ఇక ఆ జగన్నాథుడే" అంటూ ఏదో గొణిగారు.

"నన్ను ఏం చేయమంటారు?" అన్నాను.

"పాప పట్ల అరుణ చేయమన్నట్లు చేయండి. మీకు కావలసిన ఆర్థిక బలాన్ని నానుంచి తీసికొండి. నన్ను బాధ్యతలనుండి విముక్తుణ్ణి చేయండి" అన్నారాయన.

ఆయనను అంతకన్నా ఎక్కువగా మాట్లాడించి మానసికంగా బాధ పెట్టడం ఇష్టం లేకపోయింది. వచ్చి వేశాను. ఈ పదమూడు రోజులూ అరుణ కర్మ ముగించాము. మిగిలిందల్లా పాప బాధ్యత.

* * *

నా కర్తవ్య నిర్వహణకు పాప నావెంట రాదేమో అనే ఒక ఆటంకం ఏర్పడవచ్చునని భయపడ్డాను. కాని ఈ విషయంలో భగవంతుని దయ, అరుణ సంకల్ప బలం నాకు ఉపకరించాయి. నేనూ, కరుణాకరం శరణాలయానికి వెళ్ళి పాపను తీసుకొని వచ్చాము.

పాప అచ్చు అరుణ పోలికే.

కరుణాకరం, "పాపా! అరుగో; బాబాయి. ఆయన వెంట వెళ్ళి చక్కగా చదువుకొంటావా తల్లీ?" అన్నప్పుడే 'సరే' అని తలఊపింది. నా జన్మధన్యత పొందినట్లు భావించాను. పాపతో బంగళాకు వచ్చాం. ఆ రాత్రికే ప్రయాణం నిర్ణయించాము. కరుణాకరాన్ని కూడ తీసికొని వెళ్ళాలని చివరిసారిగా ప్రయత్నించాను.

హస్తాలు ముకుళించి, "నన్ను క్షమించు, మురారీ. భగవన్నిర్ణయానికి నన్ను వదలివెయ్యి. నాకు కొంత మనశ్శాంతి అన్నా దొరుకుతుంది" అన్నాడు.

నేను చేయగలిగిందేముంది? ఆ జీవితాన్ని అలా విధికే వదలివేశాను.

బంగళానుంచి పాపకోసం ఏవేవో తీసికొని వెళ్ళమని కరుణాకరం ఇచ్చాడు. వాటిలో పాప కోసం సొమ్ములు, బట్టలు, ఇంకా ఇలాంటివెన్నో ఉన్నాయి. వాటి నన్నింటిని అక్కడే వదిలివేసి అరుణ ఫోటో ఒక్కటిమాత్రం తీసుకొన్నాను.

సాయంత్రం కారులో రైలు స్టేషన్‌కు బయలుదేరి వెళ్ళాము. కరుణాకరం కూడ వచ్చాడు. బండి రెండు గంటలు ఆలస్యమన్నారు. వెయిటింగు రూములో కూర్చొన్నాము. ఊహించని సంఘటన జరిగింది.

కారు డ్రైవరు వచ్చి ప్లాట్‌ఫారం మీద వీరభద్రం ఉన్నాడని, నాతో మాట్లాడాలని అంటున్నాడని చెప్పాడు. కరుణాకరం ఆవేశపడ్డాడు. నేను వీరభద్రం దగ్గరికి వెళ్ళాను. వీరభద్రం తానంతా మారిపోయానన్నాడు. తాను తెలిసీ



బుద్ధం శరణం గచ్ఛామి — శిల్పం—డి. ఆర్. రాజేశ్వరి (తెనాలి)

## శ్రుతి తప్పిన జీవితాలు

తెలియని స్థితిలో చేసిన పాపాలకు పశ్చాత్తాపం కలిగి అరుణను క్షమించమని వేడుదామని వచ్చాడట. ఇలాంటి దుర్ఘటన జరుగుతుందని ఊహించనైనా లేదట.

వీరభద్రం కనులనుంచి అశ్రుకణాలు రాలాయి. అతని పట్ల నాలో పెరిగిన ద్వేషం హరించి పోయింది.

"అయ్యా! నాకు మంచి మార్గం అంటూ ఒకటి దొరుకుతుందా, ఈ జన్మకు?" అన్నాడు.

పాపం అనిపించింది. నేను అరుణ జాబును గురించి, అరుణ నాకు విధించిన బాధ్యతలను గురించి చెప్పాను.

"మురారిగారూ! పాపను నాకు ఇవ్వండి. ఆ పాపను చూచుకొంటూనైనా జీవితాన్ని ప్రశాంతంగా గడపగలనేమో!" అన్నాడు వీరభద్రం.

ఆలోచించాను. ఇక్కడా నా స్వార్థం అడ్డు వచ్చింది. పాపను సాకి నా జీవితాన్ని పునీతం చేసికోవాలి. అయినా పాపను దానంచేయడానికి నాకున్న హక్కేమిటి? పాప తల్లి అరుణ, నాకు అప్పగించింది పాపను. తండ్రి కరుణాకరం అంగీకరించాడు.

కాని, వీరభద్రానికి పాపమీద ఎలాంటి హక్కు లేదా?—అనే శంక పీడించింది. ఏమిటో ఇవన్నీ భవబంధాలు, పూర్వజన్మ కృత బంధాలు, ఋణానుబంధాలు.

"వీలులే"దన్నాను

వీరభద్రం, "మురారిగారూ!" అంటూ నిర్వేద భరితమైన హృదయాన్ని ముద్దచేసి నాముందుంచి దీనంగా చూచాడు. చేజేతులా తన రక్తాన్ని ఒలక పోసికొని చింతిస్తున్న ఆ అభాగ్యుడి పట్ల జాలి వేసింది. కాని క్షమించమన్నాను.

అంతలోనే వెయిటింగురూమునుండి కరుణాకరం డ్రైవరుతో కబురుచేశాడు, వీరభద్రాన్ని తనను చూడకుండా వెళ్లిపొమ్మని.

వీరభద్రం, చివరి కోరికగా పాపను చూచి వెళతానన్నాడు. వీరభద్రాన్ని చూస్తే కరుణాకరం ఆవేశపడవచ్చు. అసలే వ్యాధిగ్రస్తుడు. వద్దు, వెళ్లిపొమ్మన్నాను.

వీరభద్రం కనుల నీరు పారలి ప్లాట్‌ఫారం మీద పడింది. "సెలవు" అంటూ భారంగా నడిచి వెళ్లిపోయాడు. ఆ అనుబంధానికి ఫలమంతే అనుకున్నాను.

రైలు వచ్చింది. కరుణాకరానికి ఆరోగ్యం జాగ్రత్త అని చెప్పి, నమ్మకంలేని ఆ జీవితాన్ని చివరిసారిగా అన్నట్లు చూచాను. రైలు బయలు దేరింది. కరుణాకరం కనుమరుగైనాడు.

• • •

గుంటూరు వచ్చాక కొన్ని రోజులకు తెలిసింది, కరుణాకరానికి ఏలాంటి వైద్యసహాయం లేకుండానే ఆరోగ్యం చేకూరిందని. ఆశ్చర్యం కలిగింది. మానవ సంకల్ప వికల్పాలకన్నా అతీతమైన శక్తి పట్ల నా విశ్వాసం పుంజీభూతమయింది.

కరుణాకరం హృషీకేశం, బదిరి ప్రయాణమై వెళ్లారట. వీరభద్రం సన్యాసుల్లో కలిశాడట. అనంత కోటి జన్మలు శ్రమించి, మానవుడు చేస్తున్న ప్రయోగానికి అతీతంగా, ఈ విధి ఎందుకు నిలిచిపోతున్నదో అర్థం కాలేదు.

ఆలోచించాను. అరుణ, కరుణాకరం, వీరభద్రం, నేను—మా నలుగురివి కుదురుతప్పిన బతుకులే. ప్రతి ఒక్కరివి శ్రుతితప్పిన జీవితాలే. మాకుగా మిగిలిఉన్న పాప జీవితం ఇందుకు భిన్నంగా ఉండాలని ఆశించాను. మా అందరి ఆశయమూ అదే.

అందుకే గుంటూరులోని నా ఉద్యోగానికి రాజీనామా ఇచ్చాను. దూరంగా వెళ్లాను.

నిర్మలత, కరుణ, ధర్మం సంగమించినచోట, పవిత్ర కృష్ణవేణమ్మ ఒరసి పారినచోట, లీలామాత్రంగా సముద్రుడు సుదూరంనుండి దర్శనమిచ్చే ప్రదేశంలో ఒక కుటీరాన్ని నిర్మించుకొని, పాపతో జీవితయాత్ర ప్రారంభించాను. పాపను 'శాంతి'అని పిలవడం ప్రారంభించాను.

అక్కడ ఎవ్వరూ కన్పించేవారు కాదు. పాపకు జీవిత పరమార్థాన్ని గురించి, వెలుగునుగురించి, పెంజీకటి కవ్వలి ఆ దివ్యమూర్తిని గురించి పాఠాలు చెప్పుకొంటూ, శాంతిని ప్రసాదించే 'గీత'ను అభ్యసిస్తూ జీవితాన్ని సాగించాను. ★

## గృహవైద్యం

(35 వ పేజీతరువాయి)

నీరుడు జారీ అవుతుంది. వారి కొక చికిత్స చెబుతాను.

మాని పసుపు పైతొక్క తీసి, ఆ తొక్కను కుండెడు మంచినీళ్ళలో వేసి బాగా ఉడకపెట్టి దాహమన్నప్పుడల్లా ఒక టీ స్పూన్ తేనె ఆ చల్లారిన ఒక గ్లాసు నీళ్ళలోకలిపి తాగుతూ ఉండాలి. అలా రెండు మూడు రోజులు చేస్తే అతి దాహం కట్టివేస్తుంది.

కొందరికి అరికాళ్ళనుంచి మోకాళ్ళవరకూ, అరచేతులనుంచి మోచేతులవరకూ భరింపరాని మంట ఉంటుంది. దానికి పైపూతగా 'నిశోశీరాది తైలం' ఉపయోగించాలి.

### నిశోశీరాది తైలం—

పసుపు, వట్టివేరు, బలామూలం ( చిత్తుముట్టి ) ఈ మూడు సమభాగాలుగా చేర్చి కషాయం పెట్టుకోవాలి. దానిలో మంచినూనె కలపాలి. పెన్నేరుగడ్డ, పసుపు, దేవదారు, అడవి మిరియాలు, చెంగల్వకోష్టు, కటుకరోహిణి, తుంగముస్తెలు, సన్నరాష్ట్రం, శతపుష్ప ( సోయి కూర విత్తులు )—వీటిని కల్కంగా నూరి దీనిని పై దానిలో కలిపి మరిగించాలి. అది మైన పాకం రాగానే దింపి వడగట్టుకోవాలి. అదీ 'నిశోశీరాది తైలం'. దానిని పైన రాస్తూ ఉంటే మంటలు చల్లారుతాయి.

కొందరికి నరాలు తాకితే చాలు: జివ్వుమని ఉద్వేగంతో లాగుతాయి. మరికొందరికి నరాలకు శక్తిలేక, నాలుగయిదడుగులు వేస్తే, ఏదో దిండుకట్టి నడుస్తున్నట్టుంటుంది. ఇలాటివారు 'ధన్వంతర తైలం'తో అభ్యంజనం చేసుకుంటూ ఉండాల. లోనికి 'ఆరగ్వధాది ఘృతం' తీసుకోవాలి.

మరీ కృశించి దౌర్బల్యంతో బాధపడే ఈ రోగులు 'బలాశ్వగంధాది తైలం' తో అభ్యంగ స్నానం చేసుకుంటూ, 'చ్యవనప్రాశము' లోనికితీసుకోవాలి. ★

